
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





హామీలను అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివిపి ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యుత్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17న నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని నరుకూరులో సిఐటియు, ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు రాజా మాట్లాడారు. సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు వేగూరు వెంకయ్య, నాశిన పరశురామయ్య, శివ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య ఉన్నారు.





మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రజల జీవన విధానం మార్పుచేశాం..

సంక్షేమంతో అందరికీ ఫలాలు - మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన విధానం మార్పు చేశామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోవత్సం సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డితో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రగతిపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర నిర్మాణంలో భాగంగా అభివద్ధి పథకంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి నవరత్నాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి వైఎస్ఆర్ రైతు భరోసా, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, 15 రకాల పింఛన్లు, పేదలందరికీ ఇళ్లు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ జలయజ్ఞం, వైఎస్ఆర్ మద్యపాన నిషేధం, అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన పాటు ఇతర సంక్షేమ పథకాలతోపాటు వైఎస్ఆర్ వాహన మిత్ర, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, వైఎస్ఆర్ కాపు నేస్తం, 104,108 అంబులెన్సులు, జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం, జగనన్న వసతి దీవెన, జగనన్న తోడు, ప్రత్యేక వాహనాల ద్వారా ఇంటింటికి నిత్యావసరాలు పంపిణీ, వైఎస్ఆర్ సున్నా వడ్డీ వంటి ఎన్నో పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలవుతున్నాయన్నారు. పారదర్శకతతో కూడిన సుపరిపాలనలో భాగంగా శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల సర్వతోముఖాభివద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిరహిత సమాజం కోసం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిపి, సంక్షేమ ఫలాలను సత్వరమే అర్హులందరికీ వారి వారి ఇళ్లకు అందించేలా జిల్లాలో 769 గ్రామ మరియు వార్డు సచివాలయాలను, 561 రైతు భరోసా కేంద్రాలను స్థాపించి అన్ని శాఖలకు చెందిన 11 మంది కార్యనిర్వాహక సిబ్బందితో 13 వేల 744 మంది వాలంటీర్లను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కిందట అర్హులైన ప్రతి కర్షక కుటుంబానికి పెట్టుబడి రాయితీగా రూ. 13,500 చొప్పున ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల 12 వేల కుటుంబాలకు రూ. 118 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ యంత్ర సేవా పథకము ద్వారా 640 గ్రూపులకు 66 కోట్ల విలువగల యంత్ర పరికరాలు అందించి 23.16 కోట్ల రూపాయలు రైతు గ్రూపులకు సబ్సిడీ అందించడమైనదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 87.36 కోట్ల రూపాయల విలువ కలిగిన 39 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందించినట్లు తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివద్ధికి "సమీకత ఉద్యాన అభివద్ధి మిషన్" ఆర్.కె.వి.వై పథకాల కిందట ఒక కోటి 98 లక్షల రూపాయల రాయితీని ఒక వేయి 95 మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 15 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించిన కష్ణపట్నం పోర్ట్ ద్వారా సుమారుగా 7,500 మందికి ప్రత్యక్షంగానూ, 20 వేల మందికి పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ద్వారా "వై.యస్.ఆర్. పింఛను కానుక పథకము" కింద ఈ ఆర్థికం సంవత్సరంలో ఇప్పటి వరకు 3,07,447 మంది పెన్షన్ దారులకు సంవత్సరానికి ఒక వేయి 425 కోట్ల 26 లక్షల రూపాయల పెన్షన్ నగదును ప్రతి నెల 1వ తేదీనే అందచేస్తున్నట్లు మంత్రి వివరించారు. డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం" క్రింద 2 లక్షల 15 వేల 657 మందికి వివిధ కార్పోరేట్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్సలు చేసి, 539 కోట్ల 89 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్ మెంట్ ఛైర్మన్ నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ కూర్మనాథ్, నగర కార్పొరేషన్ కమీషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, గొలగమూడి ఎపి బిసి వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, నెల్లూరులోని రోషన్ రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు, బిట్రగుంట లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గొలగమూడిలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్ విద్యార్థులు, నెల్లూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు, ఎఎస్ పేట లోని కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, సర్వేపల్లిలోని ఎపి ట్రైబల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు జాతీయ భావన పెంపొందించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు మంత్రి మెమోంటోలను అందచేశారు.

మహనీయులను స్మరించుకోవాలి

కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహనీయులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలాలంకరణ చేసి వినమ్రంగా నమస్కరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన స్వయంగా చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. పోలీస్ అధికారులచే గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. మీడియాతో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబ సభ్యులకు 77 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలన్నారు. జాయింట్ కలెక్టర్ రోనంకి కుర్మనాథ్, డి ఆర్ ఓ వెంకట నారాయణమ్మ, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, డి ఆర్ డి ఎ పిడి సాంబశివ రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ షఫీ మాలిక్, కలెక్టరేట్‌లోని కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.



కలెక్టరేట్ గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

కొనసాగుతున్న సిపిఎం ప్రజా పోరు యాత్ర



నగర నియోజకవర్గ పరిధిలో..

ప్రజాశక్తి -నెల్లూరు :నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 10వ రోజు 51 మరియు 52 డివిజన్‌లో మంగళవారం సిపిఎం ప్రజా పోరు యాత్ర సాగింది. రంగనాయకులపేట,రైలు వీధి, యాదవ్ వీధి, ఇసుకడంకా ఉప్పరపాలెం, కపాడిపాలెం, బందావనం మీదుగా పొగతోట రామ్మూర్తి నగర్ వరకు పాదయాత్ర సాగింది. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి,పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, పి వేణు,షేక్ రషీద్, చిరంజీవి శాఖా కార్యదర్శులు అమాన్, టి నారాయణ, అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి, మల్లీశ్వరి ఆవాజ్ నాయకులు రియాజ్, ఐద్వా నాయకులు టీ. శివకుమారి, ఎన్ వి సుబ్బమ్మ, రెహనుమా తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో..

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరుయాత్ర నాలుగవ రోజు గుండ్లపాలెం కలివె ల పాలెం, పెనుబర్తి, వడ్డీ పాలెం, మాదరాజ గూడూరు, కాకుపల్లి గ్రామాలలో కొనసాగింది. ఈ పోరు యాత్రలో పాల్గొన్న సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఎం మోహన్ రావు గారు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై నిత్యావసర సరుకుల ధరలు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డివిరించిందన్నారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ప్రజాపోరు యాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోరుతూ 21వ తేదీ నెల్లూరు రూరల్ మండలం తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం పుల్లయ్య, అల్లాడి గోపాల్, నెల్లూరు మండల కమిటీ సభ్యులు ముత్యాల నాగయ్య, మల్లె సింహగిరి, పారిచర్ల శ్రీనివాసులు, మల్లే నాగార్జున, ఎస్.కె అమీర్ భాష, పాదర్తి మస్తానయ్య, ఎం పుల్లయ్య, ఎం పెంచలయ్య, శ్రీపతి వెంకయ్య, వెంకట శేషయ్య, జి సుధీర్, ఎగ్గోలు వనవాసులు తదితరులు పాల్గొన్నారు.



రూరల్‌లో..



విడవలూరులో..

మాజీ ఉపసర్పంచ్ మృతి

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడు మాజీ ఉపసర్పంచి, సీనియర్ టిడిపి నాయకుడు దగ్గుమాటి మాల్యాద్రి సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. కొల్లూరుపాడు గ్రామం ఎస్సీ కాలనీలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మతి పట్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, కందు కూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పలువురు మండల నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్యాద్రి మతదేహానికి పూలమాలు వేసి నివాళి అర్పించాచరు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె ఉన్నారు. భార్య స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్నారు.

లాన్‌జాన్ బాషాకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు కీర్తిశేషులు ఎస్ఎం లాల్ జాన్ బాషా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నాయకులు షేక్ రూబీ, ఫిరోజ్, గౌస్ బాషా, నాగూర్, చవిడిబోయిన వెంకటకష్ణ ఉన్నారు.



వైద్యాధికారి శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ శ్రీనివాసరావును సన్మానించారు. మంగళవారం వైద్యశాలలో వైద్యాధికారిణి డాక్టర్ అనురాధ, వైద్యశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైద్య, ఆరోగ్య సేవా రంగంలో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించనందుకు గానూ ఆయన సేవలను గుర్తించి ప్రశంసాపత్రంతో జిల్లా అధికారులు సత్కరించారు.




శ్రీనివాసురావును సన్మానిస్తున్న డాక్టర్ అనురాధ,సిబ్బంది

దేశాభివృద్ధికి కృషి చేయాలి

అదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జిజె రావు

ప్రజాశక్తి -ముత్తుకూరు

దేశాభివద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని అదాని కష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆదానీ కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో గోపాలపురం అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర అనంతరం ఎన్నో విజయాలను సాధించిందని అలాగే ప్రతి ఒక్కరూ దేశ అభివద్ధి కోసం కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదాని కష్ణపట్నం పోర్టు లో 70 శాతం స్థానిక ఉద్యోగులతో ముందుకు సాగుతుందని పోర్టు అభివద్ధికి మరింత కషి చేయాల్సిన అవసరముందన్నారు. దేశ ఆర్థిక ప్రగతి, వ్యవసాయ, ఐటీ ,శాస్త్ర సాంకేతిక, రంగాలతోపాటు పర్యావరణ పరిరక్షణలో మరింత ముందుకు సాగాలన్నారు. కోవిడ్ 19 నివారణకు వ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచంలో అద్భుతమైన మైలురాయలను దేశం సాధించింది అన్నారు చంద్రయాన్ ప్రయోగం విజయవంతం దేశ ప్రతిష్టలను మరింత పెంచింది అన్నారు విదేశాంగ విధానంలోనూ భారతదేశ కషి ఎనలేని దన్నారు. పేదరికం నిరక్షరాస్యత ఆరోగ్య సంరక్షణ తోపాటు ప్రతి పౌరుడు అభివద్ధి ఫలాలను పొందే విధంగా ఉండాలన్నారు. జై జవాన్ జై కిసాన్ జై విజ్ఞాన్ అనే దఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు అనంతరం ఆదానిక్ కష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ విభాగం నుంచి గౌరవ వందనం స్వీకరించారు అదాని విద్యా మందిర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం పెరేడ్ గ్రౌండ్ లో సీఈఓ మొక్కను నాటారు. సి ఓ ఓ సంజయ్ కొత్త వెంకటేష్ భాస్కరన్, గణేష్ శర్మ ,గంటా వేణుగోపాల్, వివిధ విభాగాలు హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు. అలాగే అదాని కష్ణపట్నం పోర్టు అడ్మిన్ భవనంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదాని వరల్డ్ స్కూల్ లో ప్రిన్సిపల్ సిరియాల సత్యనా రాయణ జాతీయ జెండాను ఎగురవేశారు విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న జిజె రావు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

కందుకూరు : పట్టణంలోని కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఫీ పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. యూనియన్ కార్యదర్శి లాజరు ప్రతిజ్ఞని చదివి వినిపించారు. సిఐటియు కందుకూరు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎ గౌస్ మాట్లాడారు. యూనియన్ ప్రెసిడెంట్ లాజరు కార్యదర్శి సూర్యనారాయణ కోశాధికారి జయరావు సలాం ఉన్నారు. టిడిపి కార్యాలయంలో వేడుకలు జరిగాయి. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వ రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు ఉన్నారు. కందుకూరు కోర్టుల ప్రాంగణంలో జాతీయ జెండాను సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయబాబు ఆవిష్కరించారు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దేశం శెట్టి రమేష్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం మల్లికార్జున రావు పాల్గొన్నారు. బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల అధ్వర్యంలో స్కూల్ క్యాంపస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఎస్‌పి రామ చంద్ర రావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. 100 మీటర్ల భారీ జాతీయ జెండా తో కందుకూరు పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కందుకూరు సిఐ నఫీజ్ బాషా, టౌన్ ఎస్ఐ హనీఫ్, రూరల్ ఎస్ఐ రమణయ్య, విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, కర స్పాండెంట్ బి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాల భాస్కర రావు, నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ ఎ వెంకటేశ్వర్లు, షాహల్ హమీద్,ఇర్ఫాన్, మల్లికార్జున, రామారావు,నజీం ఉన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు దాదాపు అన్ని దేశాల్లో ఏదో ఒక స్థాయిలో 'ప్రకాశం' కుటుంబానికి స్వాగతం పలికే స్థితిలో ఉన్నారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్‌సిసి విద్యార్థుల పరేడ్ తో పాటు వారి విజయాలను చూస్తే ఆర్మీలో పలు విభాగాల్లో ప్రకాశం భాగస్వామ్యం దక్కించుకుంటుందన్న ధీమా వ్యక్తం అవుతుందని హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. **ప్లేస్ మెంట్స్ కి ప్రత్యేక శిక్షణ :** కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభం నెలకొన్న దుస్థితిలో నిపుణత ఉన్నచోట ఎంఎన్‌సిలు ప్రాధాన్యత ఇస్తాయన్న విశ్వాసంతో ఉన్నత శిక్షణా కేంద్రాల నిపుణులతో తమ విద్యార్థులకు దీర్ఘకాలిక శిక్షణ ఇప్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిపొ చంద్రసేన్, వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అభిహ సుల్తాన్, డాక్టర్ మారుతీ రావు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, పోలీస్ స్టేషన్లో సిఐ సుబ్బారావు సచివాలయాల్లో జెండా ఆవిష్కరించారు.

ఉలవపాడు :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వాయల మస్తానమ్మ, తహశీల్దార్ కార్యాలంలో ఆర్ బ్రహ్మయ్య జెండాను ఆవిష్కరించారు. ఐసిటిసి కార్యాలయంలో సిడిపి విజయమ్మ, పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాలాజీ రామ్ రెడ్డి, సాయి ఓరియంటల్ పాఠశాలలో కె శేషమ్మ, శాంతినికేతన్ పాఠశాలలో శ్రీరాం బాపూజీ, పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ విజయమ్మ జెండాలను ఆవిష్కరించారు.



లింగసముద్రంలో జెండాను ఎగరవేస్తున్న ఎంపిపి పెన్నా కృష్ణయ్య

పాదలకూరు : అమరావతి పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కరెస్పాండంట్ కె.సురేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పతాక వందనం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దారు వీర వసంత కుమార్మాట్లాడారు.

నెల్లూరు :స్థానిక శ్రీ గాయత్రి విద్యామందిర్ లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు ఉన్నారు.

లింగసముద్రం : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిపి పెన్నా కృష్ణయ్య జెండాను ఎగరవేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ అనూరాధ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ మీరావళి,ఎంపిడిఓ శేషుబాబు ఉన్నారు. మండల వైసిపి కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ అధ్యక్షులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి జెండాను ఎగరవేశారు. టిడిపి కార్యాలయంలో టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేముల గోపాలరావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు.

నెల్లూరు : విశ్వసాయి కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కష్ణమోహన్ మాట్లాడారు. కళాశాల చైర్మన్ ఎన్. సత్య నారాయణ చైర్ పర్సన్ ఎన్ .రుక్మిణి వైస్ చైర్మన్ జి .కష్ణమోహన్ ఉన్నారు.

శేషు స్కూల్లో.. బుజు బుజు నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. విశిష్ట అతిథిగా కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్ పాల్గొని ఎండా ఎగురవేశారు. కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ దేశ ఉజ్వల భవిష్యత్ విద్యార్థులేనని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆవాజ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

డైకాస్ రోడ్ సెంటర్ లో ఆవాజ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, అహ్మద్ రూరల్ కార్యదర్శి సయ్యద్ మీరా,ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ పీర్ ,షేక్ షానవాజ్ ,సిఐటియు రూరల్ నాయకులు కొండా ప్రసాద్, దేవదాటి సంపత్, ఆవాజ్ రూరల్ కమిటీ సభ్యులు షేక్ రియాజ్ పఠాన్ గయాజ్ షేక్ అన్వర్ షేక్ మొహమ్మద్ షేక్ నజీర్ ఉన్నారు.

శ్రీ నికేతన్ స్కూల్లో.. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశం గర్వించేలా ఉన్నతంగా ఎదగాలని రాజి యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య అన్నారు. నెల్లూరు రూరల్ నియోజ కవర్గ పరిధిలోని జొన్నవాడ రోడ్ లో గల శ్రీ నికేతన్ స్కూల్ లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మోపూరు పెంచలయ్య జాతీయ జండా ఆవిష్కరించి మాట్లాడారు.



శ్రీనికేతన్‌లో..



ఒవెల్ స్కూల్లో..



నేతాజీలో..



శేషు స్కూల్లో..

కరస్పాండెంట్ కాకాని శ్రీనివాస్, హెడ్ మాస్టర్ కాకాని నిర్మల శ్రీనివాస్ ఉన్నారు.

ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో .. నగరంలోని 11వ డివిజన్, సరస్వతీ నగర్‌లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో 77 స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా ఓవెల్ స్కూల్స్ చైర్మన్ ఆర్.వేణు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఓవెల్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ యు.రమణయ్య నాయుడు, ప్రైమరీ స్కూల్ ఇన్ ఛార్జి రమాదేవి, హైస్కూలు ఇన్‌ఛార్జి ప్రసాద్ రెడ్డి, ఎజిఎం సునీల్ పాల్గొన్నారు.ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా భవనంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు. వెంకటస్వామి జాతీయ జండాను ఆవిష్కరించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కోశాధికారి బి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు. రామకష్ణ ఉన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎస్‌పి కె తిరుమలేశ్వర రెడ్డి ఎగురవేశారు.

తోటపల్లిగూడూరు :మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కష్ణారెడ్డిపాలెం గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. పేడూరు శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు కొరివి నర్సయ్య ఆవిష్కరించారు. సిపిఎం జెండాను సిపిఎం పార్టీని జెండాను మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య ఆవిష్కరించి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు, సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, మోచర్ల రాధయ్య, తన్నీరు ప్రభావతమ్మ, కొరివి నరసయ్య, ఏసుదాసు ఉన్నారు.

వెంకటాచలం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్యజి ఎం సుందరవల్లి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఆర్ రామచంద్రా రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు.


తోటపల్లిగూడూరు : మండలంలో 77 స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కన్నం హేమలత, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హమీద్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జంపాని కుమార్, జెండాలు ఆవిష్కరించారు. మహిళా బ్యాంక్ లో మేనేజర్ ఇంద్రగంటి సుగుణల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపిపి ఉప్పల స్వర్ణలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఇసనాక రమేష్ రెడ్డి ఉన్నారు.



విశ్వసాయిలో..



తోటపల్లిగూడూరులో..



మీడియాతో మాట్లాడుతున్న సిఇఒ మోహన్, రమ్య

నెల్లూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీ

18న ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : డైనమిక్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్ అయిన "నెక్జెరా స్టాఫింగ్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" స్టాఫ్‌వేర్ కంపెనీ నెల్లూరులో ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ మోహన్, మేనేజింగ్ డైరెక్టర్ రమ్య తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వింజమూరు ప్రాంతానికి చెందిన తాను అమెరికాలో వ్యాపారం చేస్తూ, జిల్లా యువతకు పోత్సహంగా స్టాఫ్‌వేర్ కంపెనీ ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18న స్థానిక హరనాథపురంలో దీనిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒక వినూత్న నైపుణ్యాభివద్ధి కేంద్రం. నైపుణ్యం పెంపుదల మరియు సాంకేతిక అభివద్ధి కోసం అసమానమైన అవకాశాలను అందించడం ద్వారా స్థానిక ప్రకతి దశ్యాన్ని మార్చడానికి దీనిని ఏర్పాటు చేశామన్నారు. స్కిల్‌బ్రిడ్జ్ స్కిల్ లెర్నింగ్ యొక్క మార్గదర్శక దష్టితో సన్నివేశంలోకి అడుగుపెట్టిందన్నారు. ప్రాక్టికల్ టాస్కల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ అద్భుతమైన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పాల్గొనేవారికి అద్భుతమైన వాతావరణాన్ని అందించి,. ఇక్కడ, వ్యక్తులు సాఫ్ట్‌వేర్ కోడింగ్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, సహకారం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ మరియు కమ్యూనికేటీ అన్నింటిలో ఒక ప్రత్యేకమైన తత్వశాస్త్రాన్ని స్వీకరించేటప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుస్తారన్నారు. ఏదైనా డిగ్రీ చేసిన విద్యార్థులు ఇక్కడ పనిచేయడానికి అవకాశం ఉందన్నారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రూ 15 వేల నుంచి రూ 3 లక్షల వరకు వారి నైపుణ్యతను బట్టి జీతాలిస్తామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

నేడు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ నియోజకవర్గం పరిధిలోని 26 డివిజన్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ ఈనెల 16న కార్పొరేషన్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆగస్టు 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రజా పోరు యాత్ర నిర్వహించమన్నారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ,రేషన్ కార్డులు, పింఛన్లు, అమ్మ ఒడి, విద్యా దీవెన, ఎలిమెంటరీ స్కూల్ ఎత్తివేయడం తదితర సమస్యలను నాయకులు దష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని కోరుతూ నేడు కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు.

షేక్.మస్తాన్ జన్మదిన వేడుకలు



సన్మానిస్తున్న దృశ్యం


ప్రజాశక్తి-కావలి: ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, బంధువులు సమక్షంలోమాజీ మునిసిపల్‌కౌన్సిలర్, జనోపాకారి పత్రిక సంపాదకులు, జనాబ్ షేక్. మస్తాన్87వ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మస్తాన్ ఆత్మీయులు, ప్రజావైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు గౌరవ అతిథిగా హాజరయ్యారు. మొదటిగా కేక్ కట్ చేసి, మస్తాన్ దంపతులను పుష్పమాలలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలుతెలియచేశారు. కార్యక్రమంలో ,కేతిరెడ్డి రాంకోటారెడ్డి నాయుడు, రాంప్రసాద్, శ్రీహరి నాయుడు, మన్నవ రవిచంద్ర, జిలానిబాషా, బ్రహ్మానందం, నజీర్, సలీంబేగ్, కరీముల్లా, పి.ఆర్.ఒ. ఆనంద్, పాత్రి కేయులు, మస్తాన్ బంధు మిత్రులు హాజరయ్యారు.

పీర్లపండుగ ప్రారంభం



ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని విరువూరులో పీర్ల పండగ చిన్న సర్కిస్థుతో సోమవారం రాత్రి ప్రారంభమైంది.మంగళవారం రెండవ రోజు కావడంతో సాయంత్రం వరకు సందు ఆనంతరం పైడు పీర్లను ఊరేగించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆనంతరం మూడవరోజు పీర్ల పండగ సందర్భంగా అగ్ని గుండాన్ని ఏర్పాటు చేసి అందులో తిరగడం ఈ తిరునాళ్ళ ప్రత్యేకత. మూడు రోజుల పాటు ఈ పండగను వీక్షిం చేందుకు దూర ప్రాంతాలకు వెళ్లిన గ్రామస్తులు హాజరయ్యారు. దీంతో గ్రామంలో సందడి వాతావరం నెలకొంది. గ్రామంలో ఎలాంటి సమస్యలు జరగకుండా పోలీస్‌లు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

కట్టిపల్లి భవానికి ఉత్తమ సేవా అవార్డు



ప్రజాశక్తి-బిట్రగుంట: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకురాలు కట్టిపల్లి భవాని మూడు దశాబ్దాలుగా నిస్సాయకులకు సేవలు అందించినందుకుగాను కలెక్టర్ హరినారాయణ జిల్లా ఇన్‌ఛార్జి మినిస్టర్ అంబటి రాంబాబు ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు.

ప్రశంసా పత్రాలు అందజేత



సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరఅర్బన్ :మున్సిపల్ పరిధిలోని పరిధిలో మెప్మా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారికి మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరావు, చైర్పర్సన్ వెంకట రమణమ్మ ఆర్పీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసిన సందర్భంగా వీరికి ప్రశంసా పత్రాలు అందజేశామని తెలిపారు. ఈ ప్రశంసా పత్రాలు సుభాషిని విజయలక్ష్మి సునందలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందించడం సంతోషకరమన్నారు. కార్యక్ర మంలో వైసీపీ యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ప్రసాద్, ఆర్ఐ ఖాసిం తదితరులున్నారు.

14వ వార్డులో పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 14వార్డు చింతచెట్లు ఏరియాలో ప్రధాన సమస్యలైనటువంటి ఇళ్ల మధ్యలో ఉన్న నాలుగు చింతచెట్లను తొలగింపు సమస్య, రోడ్లు, డ్రైయినేజీ తదితర సమస్యలను పరిష్కారంకు పరిశీలిస్తున్న మాజీ జెడ్‌పిటిసి సభ్యులు జె సి ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు అది శేషయ్య, మున్సిపల్ కమిషనర్ బి. నాగేశ్వరావులు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ వర్షాకాలం ఈదురు గాలులకు చింత చెట్ల కొమ్మలు విరిగి ఇళ్లపై పడే ప్రమాదం ఉందన్నారు. దీంతో బలమైన గాలులు వీచే సమయంలో ఇక్కడ నివాసం ఉన్న ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయటకు వచ్చి దూరంగా వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నా యన్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ పోడమేకల పెంచలయ్య, ఐదవ వార్డ్ కౌన్సిలర్ మహబూబ్ బాషా తదిత రులున్నారు.

విద్యార్థులు దేశం గర్వించేలా ఎదగాలి

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశం గర్వించేలా ఉన్నతంగా ఎదగాలని రాజీ యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని జొన్నవాడ రోడ్‌లో గల శ్రీ నికేతన్ స్కూల్లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోపూరు పెంచలయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చిన్నారుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆలపించిన దేశ భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, పిరమిడ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ కాకాని శ్రీనివాస్, హెడ్ మాస్టర్ కాకాణి నిర్మల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎస్పికి ఉత్తమ ప్రతిభా అవార్డు



ప్రజాశక్తి-కావలి:77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం కావలి డిఎస్పి వెంకటరమణ ప్రతిభ అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించిన కావలి డిఎస్పీ వెంకటరమణకు మంత్రి అంబటి రాంబాబు ప్రశంసా పత్రం అందజేశారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న ముల్లంగి శ్రీనివాసులు

విద్యాభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని తూర్పు చెరువుపల్లి పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థిగా ముల్లంగి శ్రీనివాసులు చేయూతనివ్వడం అభినందనీయమని సర్పంచ్ పేర్నపాటి పెద్ద మాలకొండ అన్నారు. మండలంలోని తూర్పు చెరువుపల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముల్లంగి శ్రీనివాసులు వ్యాపార రీత్యా బెంగళూరులో స్థిరపడినప్పటికీ ఊరి పై మమకారంతో పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు దాదాపు 50 వేలు విలువచేసే విద్యా సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనటువంటి బ్యాగు, నోట్ బుక్స్, జామెంట్రి బాక్స్, ప్యాడ్, పెన్నులు, తదితర విద్యా సామాగ్రిని అందజేశారు. తాను చదివిన పాఠశాల అభివృద్ధికి తాను అన్ని విధాల సహాయక సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఖాజా రసూల్, ఉపసర్పంచ్ అల్లు సుబ్బానాయుడు, ప్రధానోపాధ్యాయుడు జానీ, చిన్నయ్య, విస్తుమోహిణి, జిలకర సుమన్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలోజాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా సంబరాలు చేశారు.

ఎపిఎంకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చి మండలంలో వెలుగు కార్యాలయంలో విధుల నిర్వహిస్తున్న ఎపిఎం లలిత రెడ్డికి ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ హరినారాయణ సమక్షంలో మంత్రి అంబటి రాంబాబు అవార్డును ప్రధానోత్సవం చేశారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



ఆత్మకూరు డిఎస్పి



ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్




నెల్లూరు డికెడబ్ల్యు కాలేజీలో



నెల్లూరు జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో



కావలి మున్సిపల్ కార్యాలయంలో



కావలిరెడ్ క్రాస్‌లో



కావలిరూరల్‌లో



కోవూరు టిఎన్‌సి కాలేజీలో



కోవూరు ఆవాజ్ ఆధ్వర్యంలో



మర్రిపాడులో



మోపూరు పెంచలయ్య



ఉదయగిరిలో



కలిగిరిలో



బుచ్చిలో

నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో

77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ట్రస్టు చైర్మన్ చంద్ర రాజగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరిఒచారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిలా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, భోగేశ్వరరావు, జయరామిరెడ్డి, నరసిం హారెడ్డి, కామయ్య, సూర్య ప్రకాష్‌రావు, మేనేజర్ కోటేశ్వరరావు, యువి రమణయ్య, అత్తిమూరు శ్రీనివాసులు, మాధవయ్య, మహేష్, శ్రీనివాసులు, ట్రస్టు, కో ఆపరేటివ్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్:పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం రూరల్ సిఐ ఎం. రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ సుమన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..ఎంపీడీఓ కార్యాల యంలో మండల అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏవి మోహన్, జెడ్‌పిటిసి సభ్యులు జంపని రాఘవులు, ఎంఇఒ వెంకట సుబ్బయ్య, ఇఒపిఆర్‌డి డి. ఎస్. మహేశ్వరి, ఎపిఎం కాంతారావు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు :అల్లూరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అల్లూరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, ఎంపీపీ శశిరేఖ, ఇఒపిఆర్‌డి పెంచల్ వీరేంద్ర, స్థానిక వైసిపి నాయకులు నీలం సాయి కుమార్, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి పట్టణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. కావలి ఆర్.డి.ఓ. కార్యాలయంలో : ఆర్.డి.ఓ. వి కె. శీనా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసీఎ నాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో

ప్రజాశక్తి-కావలి: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆర్డీఓ వికె శీనానాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని రెడ్ క్రాస్ సభ్యులను అభినందించారు.

ప్రజాశక్తి-సీతారామపురం: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సీతారామపురం మండల కార్యాలయ ఆవరణలో మాట్లాడుతూ దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు పూర్తి స్వాతంత్రం రాలేదని కేవలం తెల్ల దొరల నుండి నల్లదొరలకు స్వాతంత్రం సంక్రమించిందే తప్ప ప్రజలకు దాని ఫలాలు అందటం లేదన్నారు.కార్యక్రమంలో యారవ తిరుపతి రెడ్డి, అయ్యవారి పల్లి సర్పంచ్ చింతన బోయిన దుర్గయ్య యాదవ్, నేల టూరి జాషువా, కిరణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండల మండల కేంద్రంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 150మీటర్ల భారీ భారీ త్రివర్ణ పతాకాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ రహదారి పై విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామలమ్మ, మూలి ప్రమీల, మహమ్మద్ గౌస్ తిరుపతి, సుధాకర్ ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: ఆవాజ్ ఆధ్వర్యంలో కోవూరులోని మంద బయలు సెంటర్‌లో కామ్రేడ్ సీతా పోలయ్య భవనంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కోవూరు ఆవాజ్ మండల నాయ కులు అప్రోచ్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం స్వాతంత్ర వీరులకు సంబంధించి వారి త్యాగాలకు సంబంధించి వివరించారు. కార్యక్రమంలో ఆవాజ్ సీనియర్ నాయకులు ఖాదర్ బాషా, సుబ్బారావు, రమేష్, హరి, శ్రీనివాసులు, గోవర్ధన్ బాబు, చాంద్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: కావలి అక్సా మస్జిద్ మద్రాస్సేరౌజతుల్‌ఉలూమ్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండా ఆవిష్కరణ జరిగింది. ఇందులో మౌలానా గులాం రసూల్, పట్టణ ఖ్వాజీ సైద్ అహ్మద్, ముఫ్తీసుహేల్ అహ్మద్, సఫ్దర్ కిర్మాణి హుస్సేన్, సయ్యద్ అబ్దుల్ హఫీజ్ మొదలగు వారు పాల్గొన్నారు.

కావలి పట్టణ వెంగళరావునగర్‌లో గల శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల పేరెంట్స్ కమిటీచైర్మెన్, గోళ్ళ.అమరజ్యోతిజాతీయజెండానఎగురవేశారు. తదుపరి పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్.ఎం.సయ్యద్. హయ్యుల్ హయ్యుమ్, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ల. అమరజ్యోతి, వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా, ఉపాధ్యాయులు టి. కొండారెడ్డి, అంజాద్ అలీ, షేక్. సాబీరా విద్యార్థులు,పాల్గొన్నారు.

డికెడబ్ల్యు కళాశాలలో: 77 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని నెల్లూరు లోని డీకే బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడి యట్ బోర్డు నెల్లూరు ప్రాంతీయ పర్యవేక్షణా ధికారి, డీకే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమా లలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రవీంద్ర నాథ్, ప్రోగ్రాం ఆఫీసర్స్- కరుణకుమారి, ప్రసన్న, భారతిలతో పాటు లెక్చరర్లు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, చంద్రకళ, విజయలక్ష్మి పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆర్‌డిఒ, డిఎస్‌పి, మున్సిపల్, అగ్రికల్చర్ ఫారెస్ట్ ,ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, ఎంపీడీఓ కార్యాలయం జిల్లా ప్రభుత్వ వైద్యశాల పలు ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు మువ్వన్నెల జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌డిఒ, సీనియర్ సివిల్ జడ్జి డి. రాజేష్, డిఎస్‌పి కోటారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఇరిగేషన్ ఇఇ ఆర్. వెంకటేశ్వర్లు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, ఎంఇఒ నజీర్ బాషా, కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో అమరవీరుల గురించి వివరించారు . ప్రగతి ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ దేశభక్తి గీతాలు పాడుతూ దేశభక్తుల వేషధారణలతో పట్టణంలోని ఎంజీఆర్ బస్టాండ్ నుండి పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని కట్టుబడి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాని కి పాఠశాల హెడ్మాస్టర్ వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ లఘు తోటి దశయ్య జాతీయ జెండాని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ పోలేపల్లి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యులు చలంచర్ల సుశీలమ్మ, గ్రామ పెద్దలు వేముల ఆదిశేషయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, విద్యాసంస్థల లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రదేశాలలో మువ్వన్నెల త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి అల్లూరు రాజు, మండల వైసీపీ కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామిశెట్టి తిరుపతయ్య, ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, ఎంఈఓ మస్తాన్ వలి, డిఆర్డిఏ వెలుగు ఏపిఎం సుధాకర్ రావు, సర్పంచ్ దుర్గా ప్రసాద్ యాదవ్ తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని పలుచోట్ల 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక సబ్ జడ్జి ఆవరణలో జడ్జి అంజయ్య తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీష్ బాబు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సిఐ కార్యాలయంలో సిఐ గిరిబాబు, సబ్ రిజిస్ట్రార్ వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయ ఆవరణలో ఏపీఎం ఖాజారంతుల్లా ఎంఇఒ కార్యాలయావరణలో ఎంఈఓ తోట శ్రీనివాసులు శకునాలపల్లి సచివాలయంలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఉదయగిరి సర్పంచ్ పావులూరి సామ్రా జ్యం, బండగానిపల్లి సర్పంచ్ లక్కు రమణమ్మ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలు సచివాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి త్యాగమూర్తుల త్యాగ ఫలాలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు ఎపిఒ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి ఎంపీటీసీలు గొల్లపల్లి తిరుపతయ్య సుభాహన్ మండల కో ఆప్షన్ సుభాని కార్యదర్శి కరీముల్లా, షరీఫ్, అన్ని శాఖల సిబ్బంది ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: స్థానిక సర్కిల్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో పోలీస్‌లు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రవి నాయక్, ఎస్ఐ నాగార్జున రెడ్డిలు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు ప్రాణ త్యాగం చేసిన మహాత్ముల గురించి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పెనుబల్లి గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఊడ పెంచలయ్య పతాక ఆవిష్కరణ చేశారు. తదుపరి పతాక ఆవిష్కరణ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు కమిటీ చైర్మన్ కావేటి కష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన పతాక ఆవిష్కరణ కార్యమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వినయ నారాయణ, ఎఎంసి డైరెక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్థానం బోర్డ్ మెంబర్ గుమ్మా రఘురామయ్య, గండి రఘురామయ్య, దాసరి సుబ్బయ్య, యలసిరి నారాయణ, కీలుకుప్ప శ్రీనివాసులు, వార్డు సభ్యులు, తదితర గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహిం చారు.కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కవర గిరి శ్రీలత, వైస్ చైర్మన్ శివుని నరసింహులు రెడ్డి మాట్లాడారు.ప్రతి సంవత్సరం టిఎన్‌సి స్కూల్లో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు పిల్లలకు 10 వేలు రూపాయలు చొప్పున బహుమతిగా అందజేశారు.కార్యక్రమంలో ఒపీటీసీ సభ్యులు సుప్రజ, రాజేశ్వరి , మహా లక్ష్మి, వేణు గోపాల్, కో ఆప్షన్ సభ్యులు షేక్ జుబెర్, ఎంపిడిఒశ్రీ శ్రీహరి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలు, ప్రభుత్వపాఠశాలలు, సచివాలయాలలో, పలు రాజకీయ పార్టీల ఆఫీస్ ల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం మండలంలోని తహశీల్దార్ , ఎంపిడిఓ కార్యాలయం, ,మండలప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం, పశు వైద్యశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, సచి వాలయాలు, పోలీస్ స్టేషన్,కరెంట్ సబ్ స్టేషన్‌లలో జెండాలు ఆవిష్కరించారు.కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరామ కృష్ణా, ఎంపీడీఓ కళాదర్ రావు, ఎస్.ఐ సూర్యప్రకాష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు



కరపత్రాలనుపంపిణీ చేస్తున్న నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నే బోయిన చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సున్నావారి చింతల గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోను ఇంటింటా కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన ఆదరణ మహిళలు చూపిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని మోసం చేశారని 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి సాధిస్తుందని మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్ బయన్న బోజ్జ నరసింహులు మా బాషా, శివ, రామ్మోహన్, సుమన్, ఓబుల్ రెడ్డి, నల్లిపోగు నరసింహ, జల్సా బాలకష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కొండయ్య, బ్రహ్మారెడి, అంకయ్య, దళితులు పాల్గొన్నారు.

వినూత్నంగా పుట్టినరోజు వేడుకలు

పుల్లాయపల్లి ఎం పి యు పి ఎస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలక్ష్మి వారి తల్లిదండ్రులతో పుట్టినరోజు వేడుకలు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల లో ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ శ్యామల కష్ణారెడ్డి తోటి విద్యార్థులతో జరుపుకోవడం కేకు కట్ చేసి పిల్లలకి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి, బోడబండ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు ప్రశాంతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏసుడాసు, తల్లిదండ్రులు ప్రతాప్ ప్రశాంతి పాల్గొన్నారు.



విద్యార్థినులకు పురస్కారాలు

ప్రజాశక్తి-ఉదయగిరి: అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు పురస్కారాలు ప్రగతి స్కూల్ అధ్యాపక బంద బహుమతులను అందజేశారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉదయగిరిలో గత ఏడాది 2022 2023 విద్యా - సంవత్సరంలో ప్రగతి స్కూల్లో ఇంటర్మీ డియట్ ఎంపీసీ విభాగంలో కంభంపాటి జయశ్రీ 962, బైపిసి విభాగంలో ఎన్. జోష్న లకు 984 అత్యధిక మార్కులు సాధించి నందుకు వారికి ఈ సన్మాన కార్యక్రమం బహుమతులు అందజేయడం జరుగుతుందని అధ్యాయపు బందం

దళారిపై కేసు నమోదు

పజాశక్తి -పొదలకూరు : పొదలకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ ను బెదిరించి, దౌర్జన్యానికి పాల్పడ్డ ఘటనలో ఎ శ్రీనివాసులు అనే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై నాన్ బెయిల్ సెక్షన్ కింద సోమవారం పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఘటనపై సిఐ సంగమేశ్వర రావు,ఎస్ఐ కరిముల్లాలు మంగళవారం విచారణ చేపట్టారు. విచారణలో అతను విధి నిర్వహణ ఉన్న అధికారిపై అదే విధంగా సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడినదినిజమేనని తెలిసినట్లు తెలిసింది. ఈ మేరకు ఆ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేశారు.



గిరిజన కాలనీలో అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గిరిజన కాలనీలో మంగళవారం శ్రీ గుంద్రాతి శివకుమార్ సతీమణి మల్లేశ్వరి కుమారుడు రుషికేశ్వర్ 13వ జన్మదిన సందర్భంగా ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకష్ణ చౌదరి మాట్లాడుతూ చిన్నారుడికి ఐక్య ఫౌండేషన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 100 మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకష్ణ చౌదరి, ఐక్య ఫౌండేషన్ రాష్ట్ర డైరెక్టర్ పయ్యావుల మారుతి చౌదరి, హరిచౌదరి, జస్వంత్ చౌదరి, అక్బర్ ఆలీ, సునీల్, నరసింహ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం

శాంతి భద్రతలను కాపాడటం, కేసుల విచారణ లో పురోగితిని చూపించడం, బాధితులకు న్యాయం చేయడం వంటి వాటిలో కావలి డిఎస్‌పి ఎం. వెంకటరమణ, ఉదయగిరి సిఐ, వి.గిరిబాబులు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఉత్తమ సిఐ అవార్డును ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా సీతారామపురం డిప్యూటీ తహశీల్దార్ షాజీయా బేగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్వప్న లు ఉత్తమ సేవ అవార్డులు అందుకున్నారు.



విద్యార్థులకు నగదు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: అప్ప సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు జీవశాస్త్ర ఉపాధ్యాయులు మండ్ల నాగేశ్వరరావు ప్రోత్సాహక నగదు అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని అప్పసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్రదినోత్సవం సంధర్భంగా పదవతరగతి 2022 - 23 విద్యాసంవత్సరంలో ప్రధమ,ద్వితీయ,తతీయ స్థానాలందు నిలిచిన శిరీష,హరిత,సుమతి లకువరుసగా రూ. 6వేలు, రూ. 5వేలు, రూ. 4వేలు ప్రోత్సాహక నగదు బహుమతులను జీవశాస్త ఉపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా వారిదాతత్వాన్ని సభికులందరూ కొనియాడారు.